# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 14 జనవరి, 2026 | పేజీలు : 08


## 'ప్రజాపక్షం' క్యాలండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిష్పక్షపాతంగా వార్తలతో దూసుకుపోతున్న ప్రజాపక్షం దినపత్రిక అని తహసిల్దార్ మల్లయ్య కొనియాడారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా పక్షం దినపత్రిక 2006 నూతన సంవత్సరం క్యాలెండర్ మండల విలేఖరి పాపయ్య చారి తో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం తాసిల్దార్ మల్లయ్య మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియపరుస్తూ ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుందని నిజాలను వెలికితీయడంలో ప్రజల పక్షాన నిలబడడంలో ప్రజా పక్షం దినపత్రిక జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ మల్లేశం, మాజీ సర్పంచ్ రాజాగౌడ్, విలేకరులు కృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల నుండి కొత్త పింఛన్లు అందిస్తాం





**ప్రజాపక్షం/ సిద్ధిపేట :** వచ్చే నెల నుండి నూతన పింఛన్లను అమలయ్యేలా చూస్తానని, ప్రతి యేట ఇచ్చే ఇండ్లతో పాటు సిద్ధిపేట నియోజక వర్గానికి మరో 500 ఇందిరమ్మ ఇండ్లు అదనంగా కేటాయిస్తామని కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం సాయంత్రం ఇసిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో 2కోట్ల 30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం అదనపు తరగతి గదులను రాష్ట్ర కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎంపి రఘునందన్‌రావుతో కలసి ప్రారంభించారు. అలాగే కళాశాలలో ఉన్న ప్రిన్సిపల్, కంప్యూటర్ తరగతి గదులను ప్రారంభించారు. వెల్కటూర్‌లో ఇందిరమ్మ ఇండ్లు,సిద్ధిపేట అర్బన్ మండలం 10 గ్రామాల్లో నిర్మించే సిసి రోడ్ల నిర్మాణాన్ని నాంచార్‌పల్లిలో ప్రారంభించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి వివేక్‌వెంకటస్వామి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని ఆశ చూపి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రెండేళ్లలో పది లక్షల ఇండ్లు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిందన్నారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ కొత్త రేషన్‌కార్డులను పంపిణి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో 12వేల కోట్ల రూపాయలతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 23 వేల కోట్ల రూపాయలతో రైతులకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ఇచ్చిన మాటప్రకారం రుణమాఫీ చేశామని. కావాలని ప్రతిపక్ష నేతలు రుణమాఫీ రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయటమే కాంగ్రెస్ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. నాంచార్‌పలి సమస్యలను కలెక్టర్‌కు వివరించి త్వరలో పరిష్కరించేదిశగా చూస్తామన్నారు. నాంచార్‌పల్లిలో గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన వార్డు సభ్యులు నాయకులుమంత్రి సమక్షంలో కాగ్రెస్ పార్టీలో చేరారు. వెల్కటూర్‌లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి మంత్రి లబ్ధిదారులతో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో పేద వారికి సొంత ఇంటికల నేరవేరిందన స్పష్టం చేశారు.

### కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి వివేక్‌వెంకటస్వామి

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంత్రి వివేక్‌వెంకటస్వామి, ఎంపి రఘునందన్‌రావు, కలెక్టర్ హైమావతితో కలసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అందేశ్రీ రాసిన జయ,జయయే తెలంగాణ గీతం తెలంగాణ సాంప్రదాయాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రజాపాలనలో ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి .సంక్షేమపథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అందిస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చి ఆరుగ్యారంటీలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు, సన్నబియ్యం పంపిణి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు పేద ప్రజలకు అందిస్తుందన్నారు. త్వరలో సిద్దిపేట పట్టణంలో 15 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,గ్రంధాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆసూ ర్యవర్మ, తెలంగాణ సాంస్కృతిక తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతి మహాసభను జయప్రదం చేయండి..

### సిపిఐ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్

**ప్రజాపక్షం/కోహెడ:**ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శత జయంతి మహాసభలను జయప్రదం చేయాని సిపిఐ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్,రాష్ట్ర సమితి సభ్యులు కనుకుంట్ల శంకర్‌లు పిలుపునిచ్చారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాసభల వాల్ పోస్టర్‌ను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని రంగాల్లోని ప్రజలను ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసింది సిపిఐ అని అన్నారు.నిజాంకు వ్యతిరేకంగా పోరాడి వెట్టి చాకిరి విముక్తి చేసి పేదలకు లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకి తక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముంజ గోపి,మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి ఎల్లయ్య గౌడ్,నాయకులు బోనగిరి శంకర్,కందుకూరి లింగయ్య,లింగరెడ్డి,శేఖర్,లక్ష్మణ్,సత్తిరెడ్డి,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.



### సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**గ్రామీణ క్రీడలు యువతలో సోదర భావాన్ని సామరస్యాన్ని పెంపొందిస్తాయని కొరివి ఎస్ఐ గంద్రాతి సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఐ వందేళ్ళ శతాబ్ది ఉత్సవాలు ఈనెల 18న ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా బలపాల గ్రామంలో గ్రామీణ క్రీడోత్సవాలను నిర్వహించగా, కబడ్డీ, షటిల్ ఆటలను ఎస్సై సతీష్ ప్రారంభించి మాట్లాడుతూ యువత క్రీడలలో పాల్గొనడం వల్ల వారి మానసిక స్థైర్యం పెరుగడం, పోటీ తత్వం అలవడి, ఐకమత్యంగా ముందుకు సాగవచ్చనీ, ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు, వ్యసనాలకు దూరంగా ఉండి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కావాలని, అంటరానితనం, మూఢ నమ్మకాలు, వివక్షత అణిచివేత పోవాలని, స్త్రీ విద్య కోసం చైతన్యవంతమైన కార్యక్రమాలు ఈ దేశంలో నిర్వహించిందని సమాజంలో ప్రశ్నించే తత్వాన్ని , శాస్త్రీయ విజ్ఞాన అభివృద్ధి కోసం పాటుపడిందని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ బిక్కు నాయక్, ఉపసర్పంచ్ పిట్టల వెంకన్న, బిఆర్ఎస్ జిల్లా నాయకులు నామ సైదులు, మల్గేడి కోటయ్య, లింగ్య నాయక్, అంబటి వెంకటనారాయణ, రామగోని రవి, రుణవాల్ రమేష్, వెంకటేశ్వర్లు, రొయ్యల సూరి, బత్తుల వెంకన్న, వెంకటనారాయణ,సాయి, తురక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల ఆరోగ్య సంరక్షణకు కిట్లు పంపిణీ

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ప్రజాపక్షం/మెదక్ :**రైతులు పురుగు మందులు పిచికారి చేసే క్రమంలో వారి ఆరోగ్య పరిరక్షణకై సంరక్షణ కిట్లు అందజేయడం జిల్లా వ్యవసాయ శాఖ పనితీరు హర్షనీయం కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన అధికారులు పూల బొకేలుకు బదులు రైతులు పురుగుమందులు పిచికారి చేసే క్రమంలో ఆరోగ్యం రక్షణకై సంరక్షణ కిట్లు అందజేసినట్లయితే రైతులకు మేలు చేసిన వారు అవుతారని కలెక్టర్ పిలుపునిచ్చారు. అందుకు అనుగుణంగా జిల్లా వ్యవసాయ శాఖ వినూత్న ఆలోచనతో ముందుకు సాగుతూ జిల్లా కలెక్టర్ కు సంరక్షణ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు అనునిత్యం పురుగులు నుండి తెగుళ్ల నుండి కలుపు మొక్కల బారిన పడకుండా తమ పంటలను కాపాడుకోవడానికి పురుగుమందులను తెగుళ్ల మందులను కలుపు మందులను వాడే క్రమంలో అత్యంత విషపూరితమైన ఈ రసాయనాలు రైతుల శరీర భాగాలపై పడ్డప్పుడు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశం దీనిలో చేతికి తొడిగే తొడుగులు, కళ్ళద్దాలు, శరీర భాగాలపై పడకుండా షర్టు, ప్యా ంటు రెగ్జిన్తో తయారు చేయబడిందన్నారు. ఇవి వేసుకోవడం ద్వారా పు రుగు మందుల యొక్క ప్రభావం నేరుగా శరీర భాగాలపై పడే అవకాశా లు తక్కువ, నిరంతరం రైతు సేవలో ఉండేటువంటి వ్యవసాయ శాఖ రై తు యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఈ సంరక్షణ కిట్లను అందజేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా వ్యవసాయ అధికారులు వ్యవసాయ అధికారులతో కలిసి కలెక్టర్ అగ్రికల్చర్ డైరీలను ఆవిష్కరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం పండుగలను నిర్వహించటం అభివృద్ధిలో వెనుకంజ

## మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రాష్ట్ర ప్రభుత్వం పండుగలను నిర్వహించటం, అభివృద్ధి చేయటంలో వెనుకుందని.. ప్రజలను మోసం చేయటంలో ముందుందని మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్స్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీకే ప్రజలే దేవుళ్లు అని, సిద్దిపేట ప్రజలను కంటికి రెప్పలా చూసుకునే నాయకుడు. మాజీ మంత్రి హరీష్‌రావు ఉండటం అందరికి సంతోషకరమన్నారు. నర్సాపూర్ అభివృద్ధికి హరీష్‌రావు సహకారంతో 1.50 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మంగళవారం సిద్దిపేట రంగధాంపల్లి,నర్సాపూర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా చైర్మన్ మంజుల రాజనర్సు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను చూస్తుంటే ఆనాటి వైభవం కన్పిస్తుందన్నారు. పట్టణంలో ఈసంక్రాంతి పండుగ ఉత్సాహం వెల్లివిరుస్తుందన్నారు. ఎక్కువ మంది మహిళలు చుక్కల ముగ్గులు వేయటం ఆనందంగా ఉందన్నారు. కరీంనగర్,హైద్రాబాద్ హైవే నర్సాపూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ కోరగా



మాజీ మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానని హామీనిచ్చారు. త్వరలోనే నర్సాపూర్ లైట్స్, బాలవికాస మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించటం జరుగుతుందన్నారు. లింగారెడ్డిపల్లి అభివృద్ధికి 22 లక్షలు మంజూరు చైర్మన్ మంజుల సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపల్లి 1వ వార్డులో అంబేద్కర్ భవన్, చౌడలమ్మ, బీరప్ప ఆలయభవనాలను మున్సిపల్ చైర్‌పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు ప్రారంభించారు. లింగారెడ్డి పల్లిలో మాజీ మంత్రి హరీష్‌రావు సహకారంతో అన్ని కులసంఘాలకు భవనాలను నిర్మించినట్లు తెలిపారు. వార్డు పరిధిలో సిసి రోడ్ల నిర్మాణం దాదాపు పూర్తయిందన్నారు. మిగత సిసి రోడ్ల నిర్మాణానికి వారం రోజుల్లో పనులు ప్రారంభించటనున్నట్లు తెలిపారు. తుమ్మలకుంట చెరువు నుండి చింతల చెరువు వరకు కాల్వ నిర్మాణానికి 22 లక్షల రూపాయలు మంజూరైందన్నారు. చింతల చెరువు వద్ద స్మశాన వాటికలో మొరం పోసి చదును చేయాలని కౌన్సిరల్ విజేందర్ డ్డికి సూచించారు. బీరప్పగుడి కంపౌండ్ హాల్ నిర్మాణానికి 5లక్షలు, ఎస్సీకాలనీ ఇండ్ల పై నుండి ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను తొలగించేందుకు 4 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు హరీష్‌రావుతో పాటు మున్సిపల్ పాలకవర్గం అన్న విధాలుగా సహకరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు,కౌన్సిలర్లు ఐలయ్య, బండారి నర్సింలు, కనకయ్య, వడ్లకొండ శ్రీనివాస్, దబ్బెట శ్రీనివాస్. ఎర్రబోలు రాజిరెడ్డి,ఇ కౌన్సిలర్ విజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాయనేని ప్రశాంత్. మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మి బొండ్ల రామస్వామి, మాజీ ఎంపిటిసి కదుర్ల బాలయ్య, బండి రంగయ్య, బండారుపల్లి శ్రీనివాస్, పోతుల మహేశ్, మెరుగు మహేశ్,బోనాల ఉప్పలయ్య, మద్దెల్ల ఐక్మి , మాల కుల పెద్దలు, గొల్లకుర్మపెద్దలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రికి నిరసన సెగ

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటీ ధర్మాజీపేటలో మంత్రి వివేక వెంకటస్వామి పర్యటన సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. రైతు భరోసా అమలు, రుణమాఫీపై రైతులు ప్లెక్సీలతో మంత్రిని అడ్డుకొని నిరసన తెలిపారు. సమస్య పరిష్కారించాలంటూ ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ నిధులు మంజూరు చేయాలని మంత్రిని నిలదీశారు. వెంటనే స్పందించిన మంత్రి రైతుల దగ్గరకు వచ్చి రైతులతో మాట్లాడి రుణమాఫీపై ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో రైతులు శాంతించి నిరసన విరమించారు.

## లక్ష్మీపూర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/బెజ్జంకి:**సంక్రాంతి వేడుకల సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో సర్పంచ్ ముక్కీస కవిత రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ బి.సౌజన్య హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండగలను ప్రతి కుటుంబంలో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన ఆడపడచులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాత్‌పలి అడవుల్లో చిరుత సంచారం

ప్రజాపక్షం/కొండపాక:కొండపాకా కూకునూర్‌పల్లి మండలాల్లోని అటవి ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు ఆనావాళ్లు లభించినట్లు గ్రామస్తులు తెలిపారు.కూకునూర్‌పల్లి మండల పరిధిలోని మాత్‌పల్లి అడవుల్లో చిరుత అడుగులు కనబడటంతో మంగళవారం ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా సంబంధిత అధికారులు అటవి ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు.అనంతరం గ్రామస్తులకు తగు సూచనలు జాగ్రత్తలు తెలిపారు.

## గ్రామాన్ని మరింత ఆభివృద్ధి చేస్తా: సర్పంచ్ పాల్త్య రమేష్

### దుబ్బతండాలలో వెలుగులు నింపుతా

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** దుబ్బతండా గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దినట్లు నూతన గ్రామ సర్పంచ్ పాల్త్య రమేష్, నూతన పాలక వర్గం సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం పాలకవర్గంతో కలసి గ్రామంలో రహదారుల గుండా ఇరువైపుల ఉన్నటువంటి గడ్డి, పిచ్చి మొక్కలను డోజర్ బండితో శుభ్రం చేయించారు. అలాగే దుబ్బతండా గ్రామ పంచాయతీకి సంబందించిన ఏడు తండాల ప్రజలు చీకట్లలో ఉన్నారని, వారి తండాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో స్ట్రీట్ లైట్లు వేయించడం జరిగిందని గ్రామ సర్పంచ్ పాల్త్య రమేష్ తెలిపారు. ఈసందర్భంగా నూతన సర్పంచ్ మంరియు పాలకవర్గం సభ్యులు మాట్లాడుతూ, గ్రామం అభివృద్ధికై కృషిచేస్తామని, గ్రామంలోని అర్హులైన అందరికి



సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా ఆందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ప్రజలకు కష్టసుఖాల్లో పాలుపంకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రిమల సుమన్, తాజా వార్డు సభ్యులు జాటోత్ రవి, మోతీరాం, శంకర్, పాల్థియా తిరుపతి, గ్రామ కార్యదర్శి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో జీవితాన్ని గెలవాలి

**ప్రజాపక్షం/పావన్నపేట:**ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో జీవితాన్ని గెలవాలని మెదక్ అడిషనల్ ఎస్పీ మహెందర్ పిలుపు నిచ్చారు. మండల వరిధిలోని మిన్పూర్లో మంగళవారం ప్రారంభమైన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతు, కబడ్డీ గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థి జీవితంలో ఆటలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి వ్యక్తి క్రీడల్లో గెలుపోట ములను స్పూర్తిగా తీసుకొని, జీవితంలో తమ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని కోరారు. గెలిచినా, ఓడినా లక్ష్యాన్ని చేరే వరకు పట్టు వీడొద్దని తెలిపారు. మిన్పూర్ లాంటి చిన్న గ్రామం నుండి వలువురు యువకులు, విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్రూజన, యేసురత్నం, ఉప సర్పంచ్ కిరణ్, ప్రభాకర్ రెడ్డి, ఐజేయు రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, టీచర్ దేవయ్య, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ ఎంపీటిసి కుబేరుడు, బీస గోపాల్, బాబర్, గోపాల్, కుర్తివాడ సర్పంచ్ శ్రీధర్, వీఇటిలు పాషా, బుజ్జి, నర్సింలు, వార్డు మెంబర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నర్సాపూర్:**చేపల వేటకు వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని తుజల్.పూర్. గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన పోలీసుల, మృతుడి భార్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బర్ల శ్రీశైలం 48 సంవత్సరాలు అనే వ్యక్తి వృత్తి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే శ్రీశైలం అప్పుడప్పుడు గ్రామ సమీపంలోని దామెరచెరువులో చేపలు పట్టడానికి వెలుతాడని తెలిపారు. అదే మాదిరిగా మంగళవారం ఉదయం 4 గంటల ప్రాంతంలో దామరచెరువుకు చేపలు పట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశత్తు వల అతడి శరీరానికి చుట్టుకోవడంతో నీట మునిగి మృతి చెందాడు. మృతుడి భార్య సుజాత 9 గంటల ప్రాంతంలో వారి వ్యవసాయం పొలానికి వెళుతుండగా దామెర చెరువు వద్ద ఆమె భర్త బట్టలు ,చెప్పులు, సెల్ ఫోన్ గట్టుపై కనిపించడంతో అనుమానంతో మృతుడి భార్య సుజాత చెరువులోకి చూడగా ట్యూబ్ మృతుడి చాతిపై ఉండి వల మొత్తం శరీరానికి చుట్టుకొని నీటిపై తెలి ఉన్నాడు. ఈ విషయమై మృతుడి భార్య పలువురికి తెలపడంతో వారు వచ్చి నీటిలో నుంచి శ్రీశైలం మృతదేహాన్ని బయటకు తీశారు.

## ఘనంగా రేణుకా ఎల్లమ్మ అభిషేకం

**ప్రజాపక్షం/కొల్చారం:**ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కొమ్ముల స్వాతి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల పరిధిలో నిపోతం శెట్టిపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో మంగళవారం కొమ్ముల స్వాతి శ్రీనివాస్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు మహేష్ మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదగౌడ్, శ్రీశైలం గౌడ్, రామకృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజుగౌడ్, వెంకగౌడ్, ధర్మవిర్ గౌడ్, అంజగౌడ్, రాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ప్రజాపక్ష/జగదేవ్‌పూర్:** అదుపు తప్పి బైక్ బొల్తాపడిన సంఘటనలో ఒకరు మృతి చెందగా మరోకరికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లాకు చెందిన గణేష్, నవీన్ ఇద్దరు స్నేహితులు హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. పని నిమిత్తం సోమవారం వారిద్దరు ఎఫ్‌జడ్ బైక్‌పై యాదగిరిగుట్టకు వచ్చి అక్కడి నుండి తిరిగి జగదేవ్‌పూర్ మండలంలోని ధర్మారం మీదుగా వెళ్తూండగా బైక్ అదుపుతప్పి రోడ్డుపై పడి తీవ్రగాయాలకు గురయ్యారు. చికిత్సా నిమిత్తం అమీర్‌పేటలోని వెల్‌నేస్ ఆసుపత్రికి తరలించగా చికిత్సా పొందుతూ గణేష్ మంగళవారం మృతి చెందారు. నవీన్ తీవ్రగాయాలతో చికిత్సా పొందుతున్నారు. గణేష్ తల్లి అలివేలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## మాలబార్‌లో 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షో'

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**సిద్దిపేట పట్టణ కేంద్రంలోని మాలబార్ గోల్డ్ అండ్ డైమాండ్స్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న " బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షో"ను నిర్వహిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల10 నుండి 18 వరకు ప్రత్యేక ప్రదర్శన జరుగుతుందని స్టోర్ హెడ్ షరిక్ అస్రఫ్ తెలిపారు. పెళ్లి కూతుళ్ల కోసం ప్రత్యేకమైన పెళ్లి ఆభరణాల ప్రదర్శన ఉందని,వివిధ సంస్కృతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా అద్భుతమైన బంగారు, వజ్రాలు, రత్నాల ఆభరణాలు 30% శాతం వరకు తగ్గింపుతో అందుబాటులో ఉన్నాయన్నారు. పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా కష్టమర్లు తమకు నచ్చిన ఆభరణాలను ముందస్తు బుకింగ్ చేసుకోనే సదుపాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్‌లు శివ,వాజిద్,సిబ్బంది పాల్గోన్నారు.

## కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు

**ప్రజాపక్షం/హుస్నాబాద్:**కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్‌కు హుస్నాబాద్ పట్టణ బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ బీమదేవరపల్లి మండల కొత్తకొండ వీరభద్రస్వామి దర్శనం కోసం వెళ్తున్న క్రమంలో హుస్నాబాద్ పట్టణ భారతీయ జనత పార్టీ నేతలు అక్కన్నపేట చౌరస్తాలో ఘన స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కార్యకర్తల కుషలతలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేశ్, నాగర్జున, రాంప్రసాద్, వడ్డెపల్లి లక్ష్మ య్య, బొప్పిశెట్టి పాయిరాం, బుర్ర రాజు, నారోజునగేశ్, బొనగిరి నరేశ్, తోట సమ్మయ్య, కాయిత అరుణ్, అనంత స్వామి, అశాడపు శ్రీనివాస్, నాయకులు పాల్గోన్నారు.

## కాసాల గ్రామంలో క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/హత్నూర:** హత్నూర మండంలోని కాసాల గ్రామంలో విద్యార్థుల చదువు తో పాటు కాసాల గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులకు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతోనే వాలీబాల్, టోర్నమెంట్లు నిర్వహించారు. ఈ ఆటలో గెలుపొందిన వాళ్లలందరికి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగ అందోల్ కళ్యాణ్ మాట్లాడుతూ క్రీడల ఆడటం వల్ల శారీరక దృఢత్వాన్ని ,మానిసికంగా దైర్యాన్ని ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్లో మొదటి బహుమతి అచ్చిని వినీల్, కుమార్, రెండవ బహుమతి, బాన్సువాడ వేదాంత్ గౌడ్, అందుకున్నారు. గెలుపొందిన క్రీడాకారులకే కాకుండా అందరికి క్రీడ స్ఫూటీతో 50 మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు నెంబర్ కృష్ణ గౌడ్, వాలీబాల్ సీనియర్ ప్లేయర్స్ ఖయ్యూం, రమేష్, శ్రీకాంత్ అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ఇంటి పరిసరాలలో చెత్త,గడ్డి,పిచ్చిమొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోన్నాల గ్రామ సర్పంచ్ అమ్ముల వెంకటయ్య అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పోన్నాల గ్రామంలో ప్రజలు,యువకులతో కలిసి సర్పంచ్ వెంకటయ్య శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల శుభ్రతతోపాటు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సృజన సంపత్ యాదవ్,పంచాయతీ సెక్రటరీ నరేష్,వార్డు మెంబర్‌లు, ఆశవర్కర్‌లు,అంగన్‌వాడీ టీచర్లు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు

### తహసీల్దార్ అశోక్

**ప్రజాపక్షం/కొండాపూర్:** కొండాపూర్ మండల ప్రజలకు మకర సంక్రాతి పండగ సందర్బంగా తహసీల్దార్ అశోక్ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం , ఐశ్వర్యం ,ఆరోగ్యం, నింపాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ రైతు పండుగా ప్రసిద్ధి చెందిందని రైతుల కష్టం ఫలించి పంటలు సమృద్ధిగా పండేలా దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని యువత విద్యతో పాటు ఉపాదిలో ముందుకు సాగాలని మహిళలు అన్ని రంగాల్లో సాదికారత సాదించాలని ఆకాంక్షించారు. పండుగ వేళ మండల ప్రజలంతా ఐక్యమత్యంతో పోదరబావంతో కలిసి సంక్రాంతిని ఘనంగా జరుపుకోవాలని ఏలాంటి అపశ్రుతులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ మకర సంక్రాతి పండుగ ప్రతి కుటుంబానికి శాంతి సంతోషం సుభిక్షతను తీసుకోకురావాలని ఆయన ఆకాంక్షించారు.

## సంక్రాంతి వెలుగుల్లో నెక్కొండ వ్యవసాయ కార్యాలయం

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయం ఈ సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దాదాపు నలభై సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురై బూజు పట్టిన గోడలతో ఉన్న కార్యాలయానికి ప్రస్తుత మండల వ్యవసాయాధికారి నాగరాజు నూతన ఉత్సాహం, నూతన శోభను తీసుకున్నారు. కార్యాలయానికి ఆకర్షణీయమైన రంగులు వేయించి, లోపల పూర్తిగా నీటితో శుభ్రపరిచి సర్వాంగ సుందర్బంగా అలంకరించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని పూలదండలతో కార్యాలయాన్ని ముస్తాబు చేసి, గుమ్మడికాయలు కొట్టి, కొబ్బరికాయలు కొట్టి శుభారంభం చేశారు. పండగ పరిమళంతో కార్యాలయం రైతులకు ఆత్మీయంగా ఆహ్వానించేలా మారింది. నూతన శోభను సంతరించుకున్న ఈ కార్యాలయంలో వ్యవసాయాధికారులు ఉత్సాహంగా విధులు నిర్వరిస్తుండగా, సేవల కోసం వచ్చే రైతుల్లో కూడా ఆనందం, విశ్వాసం వ్యక్తమవుతుంది. ప్రభుత్వ కార్యాలయాలు శుభ్రతతో, పండగ వాతావరణంలో ప్రజలకు చేరువ కావాలనే భావనకు ఇది చక్కని ఉదాహరణగా నిలుస్తోంది.

## పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ

### సర్పంచ్ నవ్య నాగరాజుగౌడ్

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామ పారిశుధ్య కార్మికులకు తమ సొంత ఖర్చులతో మంగళవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు సర్పంచ్ నవ్య నాగరాజు గౌడ్ తెలిపారు. గ్రామ అభివృద్ధికి కొరకు అహర్నిశలు కృషి చేస్తూ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్, పాలకవర్గ సభ్యులతో కలిసి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కొమ్ము సురేష్, ఆరిఫ్ ఖాన్, నాయకులు నేతికుంట సత్యనారాయణ, కనిగిరి కృష్ణ, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట రహదారి భద్రతా చర్యలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం/సంగారెడి:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టమైన రహదారి భద్రతా చర్యలు చేపట్టడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశమందిరంలో కలెక్టర్ అద్యక్షతన జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆయా లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు సంయుక్తంగా నిర్వహింఇన తనిఖీ లపై కలెక్టర్ సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద గుర్తించిన అంశాలు ప్రమాదాలకు కారణాలు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని ఇందుకోసం అన్ని శాఖల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్‌స్పాట్స్) గుర్తించి సమగ్ర ప్రణాళికతో ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నేషనల్ హైవే 65 లో గుర్తించిన జంక్షన్ల వద్ద సరిపడా లైటింగ్ సూచిక బోర్డు ,స్టడ్స్ , బ్లింకర్స్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే ఆథారిటీ అధికారులకు ఆదేశించారు. పెద్ద చెట్ల వల్ల లైటింగ్ స్పష్టంగా కనిపించని చోట్ల మున్సిపల్ కమీషనర్ డిపిఓ సహకారంతో రహదారికి ఇరువైపుల ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. అదే విధంగా నేషనల్ హైవే 161 ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ వద్ద సూచిక బోర్డులు స్టడ్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. అంబులెన్స్ డ్రైవర్లకు ఎన్‌హెచ్ ఏఐ అంబులెన్స్ డైవర్లకు అత్యవసర వైద్య సేవలు సీపీఆర్‌పై శిక్షణ అందించాలని ఆదేశించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు తదుపరి సమావేశానికి యాక్షన్ టోకెన్ రిపోర్టుతో హాజరు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాదురి,పాండు ఎన్‌హెచ్ ఏఐ అదికారులు ఆర్ అండ్ బి అదికారులు డిఎం అండ్ హెచ్‌ఓ వసంత్‌రావు ,ఆర్డీఓ రాజేందర్ జిల్లా రవాణా అదికారి అరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిమ్జ్ టీజీఐఐసి ట్రిపుల్ ఆర్ తదితర ప్రాజెక్టులకు సంబందించిన భూ సేకరణ రైతులకు మంజూరైన పరిహార ఆవార్డుల చెల్లింపుల వివరాలు పెండింగ్ భూసేకరణ ప్రక్రియ పురోగతి రైతులకు ఇంకా చెల్లించిల్సిన చెల్లింపులకు కలెక్టర్ సమీక్షించి సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఆరైవ్ అలైవ్ ప్రతి కుటుంబం ఆనందంతో జీవించాలి

**ప్రజాపక్షం/కొల్చారం:**దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన, Arrive Alive (అరైవ్ అలైవ్) డీజీపీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా అనే వినూతన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఘనంగా మంగళవారం ప్రారంభమైంది. జనవరి 13 నుండి 24 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, తొలి రోజు కూల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతం శెట్టిపల్లి గ్రామంలో సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు పాల్గొని కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రాణాలకు రక్షణ కవచంలాంటిదని, అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు, ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా వినియో గించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా అతి వేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలునడపడం, హెల్మెట్ మరియు సీటు బెల్టు వినియోగించకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతు న్నాయని తెలిపారు. Arrive Alive కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తిలో బాధ్యతాయుత మైన వాహన వినియోగంపై అవగాహన పెంపొందించి, ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నినాదంగా మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక ఉద్యమంలా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, అదే గ్రామానికి చెందిన 25 సంవత్సరాల యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటనను ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో వివరిస్తూ, ఆ విషాదాన్ని కళ్లకు కట్టినట్లుగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సంఘటన అక్కడి వారందరినీ చలింపజేసి, రోడ్డు భద్రత యొక్క ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేసింది. చివరగా గ్రామస్థులతో రోడ్డు భద్రత పై ప్రతీజ్ఞ చేయించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సర్పంచ్ దయాకర్ గౌడ్ ను జిల్లా ఎస్పీ అభినందించారు. అనంతరం గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఏఎంవీఐ శ్రీనివాస రావు, కూల్చారం ఎస్సై అహమ్మద్ మోహినొద్దీన్, సర్పంచ్ లు దయాకర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, ఉప సర్పంచ్ గుండు నానీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోఫన్ సంస్థల ఆధ్వర్యంలో గాలిపటాల పోటీలు



**ప్రజాపక్షం/టేక్మాల్:**టేక్మాల్ జిల్లా పరిషత్ మైదానంలో స్వామి వివేకానంద యువజన వారోత్సవాల్లో భాగంగా జిల్లాకాంగ్రెస్ మైనార్టీ చైర్మన్ ఫోటోఫన్ సంస్థల నిర్వాహకుడు షేక్ మజార్ ఆధ్వర్యంలో మంగళవారం యువకులు, పిల్లల కోసం పతంగి పోటీలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల గాలిపటాలు మైదానం కళకళలాడగా, పెద్ద సంఖ్యలో యువత ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన వక్తలు యువతరం నిరంతరం స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా తమ వ్యక్తిత్వాన్ని మలుచుకోవాలని సూచించారు. శారీరక, మానసిక వికాసంతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకునేలా యువకులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాలిపటల పోటీల నిర్వహణ వల్ల యువకులు, పిల్లల్లో కొత్త ఉత్సాహం, ఆనందం వెల్లివిరిసిందని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు యువతను సాంస్కృతికంగా, క్రీడాత్మకంగా ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. స్వామి వివేకానంద యువతరానికి మార్గదర్శకుడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ అన్నారు. మాట్లాడుతూ యువజనులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ తరహా పోటీలను నిర్వహించామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకులపల్లి పాపయ్య, పట్టణ అధ్యక్షుడు కిషోర్, వార్డ్ సభ్యులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు తలారి అశోక్, మాజీ ఉపసర్పంచ్ మంగలి శివయ్య, చల్ల అనిల్, ఎండి సజ్జాత్, సోహెల్ రోజ్, సయ్యద్ వసీం, రాషద్, హర్షత్ హౌస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బస్సు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనలో మంత్రి దిగ్ర్భాంతి విచారం

**ప్రజాపక్షం/సంగారెడ్డి:**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి నుండి నారాయణఖేడ్ వెళ్తున్న టీజీఎస్ఆర్టీసీ బస్సు వైకుంఠపురం సమీపంలో బస్సు ఫ్లేక్సలను తరలించే ఆటోను వెనుక నుండి ఢీ కొన్న ఘటనలో జరిగిన ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న బాలిక పూజ(17) మృతి చెందటం తోపాటు 7 గురు ప్రయాణికులు గాయపడిన ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నారాయణ ఖేడ్ మండలం రాయకల్ గ్రామానికి చెందిన పూజ బాసరలని ఐఐఐటి మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్నది. ఈఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించే సమయంలో చనిపోయిన సమాచారం తెలుసుకొని మంత్రి విచారం వ్యక్తం చేసారు. ఈ ఘటన లో నిషేత అనే ప్రయాణికురాలు చెయ్యి విరిపోవడంతో ఆమెకు మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని మంత్రికి వైద్య శాఖాదికారి వెల్లడించారు. స్వల్పంగా గాయపడిన ఇతర ప్రయాణికులకు చికిత్స అండగా నిలవాలని మంత్రి ఆదేశించారు.

## అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న అధికారులు



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**వరంగల్ నగరంలోని బట్టుపల్లి సమీపంలో శ్రీ అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మలను కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, డిసిపి కవిత, మడికొండ సిఐ కిషన్ మంగళవారం సందర్శించి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జాతరకు పూర్తి సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్, జాతర చైర్మన్ కారసూరి బిక్షపతి, జాతర ఆర్గనైజర్ దాసి రాందేవ్, ధర్మకర్తలు బైరి హరినాథ్, ఏ రామ్మూర్తి, ఏ యాదగిరి, కుమారస్వామి, సిహెచ్ రాజు, పి విజయ్, తదితరులు పాల్గొన్నారు.
గవిచర్లలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## యువత క్రీడల్లో రాణించాలి సర్పంచ్ భాసిపాక సదయ్య



**ప్రజాపక్షం/సంగెం:**మండలంలోని గవిచర్ల గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ భాసిపాక సదయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, రాబోయే రోజుల్లో గవిచర్ల వేదికగా మండల మరియు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ పోటీల్లో సుమారు ఆరు జట్లు పాల్గొంటున్నాయని సోషల్ మీడియా ఇన్చార్జి ఎండి మహబూబ్ పాషా ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్, ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్, మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, వార్డు సభ్యులు కర్దూరి కరుణాకర్, భాషపాక అశోక్, వెల్దండ భాస్కర్, వేల్పుల వంశీ తదితరులు పాల్గొన్నారు. అలాగే శీలం లింగమూర్తి, డి. మాధవ్, ఆర్. వేణు, క్రీడాకారులు లాయకలి, ఎండి సలీం, వేల్పుల సతీష్ మరియు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాపక్షం/మనోహరాబాద్:వ్యవసాయ భూమి కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి నరేందర్ గౌడ్ తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని 17 గ్రామాల పరిధిలో రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తించవని పేర్కొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకునే రైతులు మండల కేంద్రమైన మనోహరాబాద్ రైతు వేదిక వద్దకు వచ్చి వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

## ఆరోగ్య గ్రామంగా వెంకటపూర్‌ను తీర్చిదిద్దుతాం

ప్రజాపక్షం/రామాయంపేట:ఆరోగ్య గ్రామంగా ఆర్.వెంకటాపూర్‌ను తీర్చిదిద్దుతామని గ్రామ సర్పంచు ఉమా సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టి చెత్తాచెదారాన్ని తొలగించారు. మురికికాల్వలు తీసి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించారు. సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, నరేష్, గట్టయ్య, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ఎస్ఐ

ప్రజాపక్షం/నిజాంపేట:నిజాంపేట మండల కేంద్రం లోని రైతు వేదికలో మంగళవారం తెలంగాణ డిజిపి ఆదేశాల మేరకు ARRIVE ALIVE లోభాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రత గ్రామస్థాయిలో ట్రాఫిక్ నియమాలు,హెల్మెట్ తప్పనిసరి వాడకం,సీట్ బెల్ట్ ప్రాముఖ్యత,వేగ నియంత్రణ,మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తారంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీవో వెంకట నరసింహ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ పరుశురామ్ గౌడ్, సుధాకర్, ఎస్బి కానిస్టేబుల్ కుమార్, కానిస్టేబుల్ నవీన్, మహేష్, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మన మల్లేశం, సర్పంచ్ ప్రవీణ్, కనకరాజు, సురేష్, కార్యదర్శులు హరీఫ్ హుస్సేన్, నర్సింలు, చంద్రహాస్, రాము, వార్డు సభ్యులు బండారి ఎల్లం, ఇస్తారి, గురుగుల శ్రీనివాస్, మధు, తదితరులు పాల్గొన్నారు.

**అల్లాదుర్గం:**మండలంలోని చిల్వెర గ్రామంలో నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ లో భాగంగా మంగళవారం రాష్ట్ర డిజిపి గారి ఆదేశానుసారం ప్రకారం రోడ్డు ప్రమాదాలకు గల కారణములను తెలిపి వాటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యపానం సేవించి వాహనం నడప రాదని హెల్మెట్ ధరించాలి కారు డ్రైవింగ్ సీట్ బెల్టు ధరించాలని డ్రైవింగ్ చేసే ప్రతి వారికి డ్రైవింగ్ లైసెన్ కలిగి ఉండాలని రాంగ్ రూట్లో ప్రయాణం చేయరాదని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు ఆక్సిడెంట్ అయిన తరువాత పడిన అవస్థలను కష్టాలను వాళ్ల ద్వారా అందరికీ తెలిపారు. రోడ్ యాక్సిడెంట్లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,నేషనల్ హైవే సిబ్బంది, గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు యూత్ సభ్యులు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## బీరు,మద్యం కంపెనీల పరిశీలన ఎక్సైజ్ సెక్రటరీ

### వేసవి తగ్గటుగా బీరు ఉత్పత్తి చేపట్టండి



ప్రజాపక్షం/ సంగారెడ్డి : వేసవికి తగ్గటుగా బీరు ఉత్పత్తి చేపట్టాలని, డిమాండ్‌కు తగ్గ మద్యం మద్యాన్ని తయారు చేయాలని, బీరు ,మద్యం కంపెనీలను ఎక్సైజ్ సెక్రటరీ ఎం రఘునందన్‌రావు ,ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ సి హరికిరణలు కంపెనీలను సూచించారు. ఎం రఘునందన్‌రావు సక్రటరీ ,సిహరికిషన్ ఎక్సైజ్ కమీషనర్ యుబి బిర్వెర్యే మల్లేపల్లి ని సందర్శించారు. ఈ సందర్బంగా బీర్ తయారీ విధానాన్ని పరిశీలించి పాటించాల్సిన ప్రమాణాలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాబోవు వేసవి కాలంలో డిమాండ్‌కి తగ్గటుగా బీర్ ఉత్పత్తి సరఫరా ఉండేలా చూసికోవాలని బివర్సీ యాజమన్యాలను ఆదేశించారు. తయారీకి అవసరమగు ముడి సరుకు ముందే సేకరించి ఉంచుకోవలని ఆదేశించారు. స్పిరిట్ ఉత్పత్తి లో వాడే ముడ సరకు యొక్క క్యాలిటీ ని కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. డిమాండ్ కు తగ్గటు ప్రోక్యూమెంట్ చేసుకోవాల్సిందిగా సూచించారు. రాష్టంలో డిమాండ్ తగ్గట్టు ఉత్పత్తి సరఫరా ఉండేలా చూసికోవాలని డిస్టలరీ యాజమాన్యం ఆదేశించారు. ప్లాంటులో తయారీ విధానాన్ని సెక్రటరీ కమీషనర్ పరిశీలించారు. రాష్ట్ర స్థాయి అధికారులను మిగతా 11 ప్రైమరీ డిస్టిలర్లు కూడా తగినంత సప్లై చేయవలసిందిగా సూచించారు. అనంతరం ఎస్ ఇటిక్యాల ,పుల్కల్ మండం లోని ఎంఎస్ బాటిలింగ్ యూనిట్ ను సందర్శించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న మద్యం యొక్క నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. తయారు చేస్తున్న మద్యం సీసాలపై ఉపయోగిస్తున్న హోలో గ్రాఫిక్ లేబుల్ వినియోగాన్ని పరిశీలించారు. లేబుల్ యొక్క నాణ్యత ప్రమాణాలను ,స్కానింగ్ విధానం పరిశీలించారు.లేబుల్ యొక్క సరఫరా ,వినియోగంలో ఎవైనా తేడాలు ఉన్నాయోమని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపిఈ సురేష్ రాథోడ్, డిసి జె హరికిషన్, ఏసీ లు చంద్రయ్య, జి. శ్రీనివాస్‌రెడ్డి, ఎసి శ్రీనివాసరావు, ఎసీ మెదక్ జి శ్రీనివాస్‌రెడ్డి, డిపిఈఓ సంగారెడ్డి శ్రీనివాసరావు ఇతర ఎక్సైజ్ అదికారులు పాల్గొన్నారు.

## ముంపు బాధితుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్‌తోనే సాధ్యం



ప్రజాపక్షం/గజ్వేల్:ప్రజల సొమ్మును అప్పనంగా మేస్తున్న గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ జీతభత్యాల కోసమే ఎమ్మెల్యే పదవిని పట్టుకొని వేలాడుతున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో రూ 18 కోట్ల వ్యయంతో అంతర్గ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, క్యాసారంలో ఇందిరమ్మ ఇంటిని లాంఛనంగా ప్రారంభించి ఆయన మాట్లాడారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. అందుకు భిన్నంగా కెసిఆర్ కు ఓటు వేస్తే సిద్దిపేటలో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని పేర్కొంటూ గజ్వేల్ పై సిద్దిపేట పెత్తనం ఏమిటని నిలదీశారు. ఇక్కడి సమస్యలను పదేళ్లుగా కెసిఆర్ పట్టించుకోలేదని ఈ క్రమంలోనే గజ్వేల్ కు మంజూరైన అభివృద్ధి పనులు, నిధులు సిద్దిపేట ప్రాంతానికి తరలించినట్లు విమర్శించారు. ఈ ప్రాంత నేతలపై నమ్మకం లేకనే ప్రాంతేతరుల పెత్తనం సాగుతుండగా, కొందరు బిఆర్ఎస్ నేతలు వారికి దాసోహమైనట్లు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అడిగినన్ని నిధులు కేటాయిస్తుండగా, ముంపు బాధితుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ తో సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధికి వేల కోట్లు మంజూరి చేసినట్లు చెప్పున్న కెసిఆర్ తొత్తులకు నిర్వాసితుల సమస్యలు, గజ్వేల్ ప్రజల ఇబ్బందులు కనిపించడం లేదని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం అవుతుండగా, పేదల జీవితాల్లో భద్రత స్థిరత్వాన్ని తేస్తాయని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పేదల అభ్యున్నతికి తోడ్పడాలని, ఇందుకోసం తన పూర్తి సహకారం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అంక్షారెడ్డి, ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల సర్పంచ్ల ఫోరం అ ధ్యక్షులు అశోక్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, నేతలు సుఖేందర్ రెడ్డి, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, రమేష్ గౌడ్, నరేష్, లక్ష్మారెడ్డి, రా జశేఖర్ రెడ్డి, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి అదనపు ఎస్‌పి



ప్రజాపక్షం/కౌడిపల్లి :రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలని ఒక రోడ్డు ప్రమాదం ఒక మంచి కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని ట్రాఫిక్ నిబంధనలు పాటించు వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో కౌడిపల్లి ఎస్సై మురళి, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ హాజరయ్యారు. ముందుగా నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. వాహనాలు బాధ్యతగా నడపాలన్నారు. హెల్మెట్ తప్పనిసరి అని దూరాన్ని ఆలోచించకుండా ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించాలన్నారు. ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడకుండా మేలు జరుగుతుందని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. అది మానవ బాంబుతో సమానమని తాను ప్రమాదానికి గురికాడమే కాకుండా ఇతరులకు ప్రమాదం జరిగేలా కారకుడు అవుతాడని అన్నారు. అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, డిజిపి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా క్షేమంగా చేరుకోవాలి పేరుతో పది రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మెదక్ జిల్లాలో 2024 ప్రమాదాలతో పోలిస్తే 2025 లో ప్రమాదాలు తగ్గాయని అవగాహన ద్వారా ప్రమాదలను నివారించవచ్చని ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో కార్యక్రమాలు ఏర్పాటుకు ముఖ్య ఉద్దేశం అన్నారు. రాంగ్ రూట్లో ప్రయాణించవద్దన్నారు ప్రయాణంలో ముఖ్యంగా ఓపిక అవసరమన్నారు. కెపాసిటీ నుంచి వాహనాలలో ప్రయాణంలో చేరొద్దన్నారు. ప్రతి ఒక్కరూ నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, సర్పంచులు బోయిని వీరయ్య, శివానందరెడ్డి, అన్నవరం తిరుపతిరెడ్డి, బాకీ సుమలత గొల్ల షేకులు యాదవ్, నాయకులు కుమ్మరి సతీష్, గొల్ల రవి కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, డ్రైవర్లు, యువకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన వాహనదారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామ ప్రజలకు మకర సంక్రాతి శుభాకాంక్షలు

### గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్‌గౌడ్

ప్రజాపక్షం/కొండాపూర్ :కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామ సర్పంచ్ గడీల శ్రీనివాస్ గౌడ్ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో ఆనందం ,ఐశ్వర్యం, ఆరోగ్యం , నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడీల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సంక్రాతి పండుగ రైతు పండుగగా ప్రసిద్ధి చెందిందని రైతుల కష్టం ఫలించి పంటలు సమృద్ధిగా పండేలా దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలని యువత విద్యతో పాటు ,ఉపాదిలో ముందుకు సాగాలని మహిళలు అన్ని రంగాల్లో సాధికారత , సాధించాలని ఆకాంక్షించారు. పండుగ వేళ గ్రామ ప్రజలంతా ఐక్యమత్యంతో ,సోదర భావంతో కలిసి సంక్రాంతిని ఘనంగా జరుపుకోవాలని ఏలాంటి అపశ్రుతులు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ మకర సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబానికి శాంతి ,సంతోషం సుభిక్షతను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

## ముత్తంగిలో ముగ్గుల పోటీలకు హాజరైనా ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రజాపక్షం/పటాన్‌చెరు:ముత్తంగి డివిజన్ పరిధిలోని సాయి ప్రియ కాలనీలో సంక్రాంతి పర్వదినమును పురస్కరించుకొని సీనియర్ నాయకులు ఆబేద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా మహిళల వేసిన ముగ్గులను పరిశీలించి అత్యుత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగ ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్బంగా ప్రతి ఏటా ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల అబేద్‌ను అభినందించారు. బహుమతులు గెలుచుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి స్వప్న ,శ్రీనివాస్, మాజీ సర్పంచ్, ఉపేందర్ సీనియర్ నాయకులు ధశరథ్, రెడ్డి ,మేరాజ్ ఖాన్, రామకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలు అభినందనీయం..



ప్రజాపక్షం/శివ్వంపేట : సామాజిక సేవా కార్యక్రమాలు ఎప్పటికి గుర్తిండిపోతాయని మండల పరిషత్ మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి లాయక్, మండల ప్రచార కార్యదర్శి బుద్దుల మమతభిక్షపతి అన్నారు. ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన నీరుడి సుశీలబాబు తన సొంతంగా దొంతి గ్రామంలోని 9వ వార్డులో వేయించిన మంచినీటి బోరులో వార్డుసభ్యులుగా గెలుపొందిన పిట్ల కృష్ణ తన సొంతంగా ఏర్పాటు చేసిన బోరు మోటరును ఎస్ఐ మధుకర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లాయక్ మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా గ్రామానికి సేవ చేయాలనే సదుద్దేశ్యంతో నీరుడి సుశీలబాబు, పిట్ల కృష్ణ సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. మంచినీటి మోటరును ఏర్పాటు చేసేందుకు కృష్ణను గ్రామస్థులు, వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనికమురళి, పంచాయతీ కార్యదర్శి శేఖర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి కుమార్, బుద్దుల భిక్షపతి, కొదాస్ స్వామి, మొగుడంపల్లి ఆనంద్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి బాండులను పంపిణీ

ప్రజాపక్షం/నిజాంపేట:నిజాంపేట మండల పరిధిలో నగరం గ్రామంలో గృహ జ్యోతి గ్రీటింగ్స్ ను గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు అందించుట జరిగింది. ఈ కార్యక్రమంలో నగరం ఉప సర్పంచ్ గుగ్లోత్ నాజం, లైన్ మెన్ సుశాంత్, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, గుగ్లోత్ దేవేందర్, గుగ్లోత్ రవి, ఉప్పలయ్య లబ్ధి దారులు పాల్గొన్నారు.

## టోల్ మినహాయించాలి

**ప్రజాపక్షం/ములుగు :** తెలంగాణ కుంభమేళాగా పిలుచుకునే మేడారం జాతర సమీపిస్తున్న సందర్భంగా ఇప్పటి నుండే భక్తుల తాకిడి పెరుగుతుంది కనుక ములుగు జిల్లా జవహర్‌నగర్ దగ్గరున్న టోల్‌గేట్‌తో పాటు జాతర దారిలో ఉన్న ఇతర టోల్‌గేట్ల వద్ద జాతరకు వస్తున్న భక్తులకు టోల్ రుసుమును ఎత్తేయాలని బిడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ



**కేసముద్రం/ప్రజాపక్షం :** ప్రజాపక్షం తెలుగు దినపత్రిక 2026 సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కేసముద్రం మండలంలోని అన్నారం గ్రామంలో సర్పంచ్ బండి పృథ్వీరాజ్, ఇనుగుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో చిన్న నాగారం గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకన్న, ఎస్ఐ కర్నాకర్‌లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో కేసముద్రం, అన్నారం గ్రామ పంచాయతి, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి జాతర

**ప్రజాపక్షం/గూడూరు :** ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా యాదవుల ఆరాధ్య దేవాలయం శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జున స్వామి, ఎల్లమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా మంగళవారం ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామ శివారు గ్రామానికి తూర్పున దేవుని గుట్టపై కొలువుదీరిన మల్లిఖార్జున స్వామి ఎల్లమ్మ తల్లి జాతరను యాదవులు అంగరంగ వైభవంగా 3 రోజులు నిర్వహిస్తారు. మంగళవారం రాత్రి మచ్చర్లలోని యాదవులు కుల పెద్ద ఆధ్వర్యంలో దేవుని గుట్టపై మల్లిఖార్జున స్వామి కేతమ్మ దేవతమూర్తులు కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతర చూడడానికి గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం, మానుకోట నుండే కాకుండా ఖమ్మం జిల్లా ఉమ్మండి వరంగల్ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని దేవతామూర్తులకు తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## శతాధిక వృద్ధురాలు కన్నుమూత



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండలం ముప్పారం తాండాకు చెందిన నేనావత్ ఉమ్లి బాయి(105) సోమవారం మృతి చెందారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో ఆమె శతాధిక వృద్ధురాలిగా జీవించారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు ఎనిమిది మంది సంతానం 6 మంది మగపిల్లలు, 2 ఆడ పిల్లలు ఉండగా.. మనవలు, మునిమనవలను చూశారు. ఆమె మృతి పట్ల గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ వీరబత్తిని కవిత,విట్టల్ వారి కుటుంబానికి పరామర్శించి వారి కుటుంబానికి 5 వేల రూపాయలు నగదుగా అందజేశారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 ఏండ్ల శతాబ్దిఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ, భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం ముందు సంక్రాంతి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది విద్యార్థిని మరియు మహిళలు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, ఇటు చట్టసభల్లో అటు ఉద్యోగాల్లో చదువుల్లో ఆటపాటల్లో మహిళలు ముందువరుసన ఉంటున్నారని అన్నారు. నాడు సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి, న్యాయ నిర్ణేతలు నూకల గీతారెడ్డి, టీ మమత, మామిండ్ల సాంబలక్ష్మి, పెరుగు కుమార్ ,చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్ ,తోట రాజకుమారి, చిదిరాల జ్ఞానేశ్వర్ , ఎర్రోజు పద్మ, నాగెల్లి యాకమ్మ ,ఉప్పల శ్రావణి, మాధవి, అలిమా, ఆబోతు అశోక్, మేక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయనే కాంగ్రెస్ పార్టీ హడావిడిగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గులాబి జండా ఎగురవేయడం ఖాయమని సత్యవతి రాథోడ్ అన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపి మాలోత్ కవిత బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, పిఏ సిఎస్ మాజీ చైర్మన్ నాయిని రంజిత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గద్దె రవి, ముత్యం వెంకన్న, బోడ శ్రీను నాయక్, కత్తుల ఎలేందర్, బాలు, మహిళ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచే పత్రిక 'ప్రజాపక్షం'



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రజల పక్షాన నిలవడం, వారి గొంతుకను వినిపించడమే లక్ష్యంగా 'ప్రజాపక్షం' దినపత్రిక ముందుకు వెళ్తుందని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఎఐటియుసి మహబూబాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ భిక్షపతి అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఆవరణలో 'ప్రజాపక్షం' 2026 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి పత్రిక యాజమాన్యానికి, పాఠకేయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'ప్రజాపక్షం' దినపత్రిక ప్రజా సమస్యలకు మార్గం చూపుతుందని అన్నారు. 'ప్రజాపక్షం' దినపత్రిక ద్వారా ప్రజల సమస్యలను ప్రచురించి పరిష్కరించడంలో ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రజాపక్షం/టేకుమట్ల :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్ఐ దాసరి సుధాకర్ అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని రామకృష్ణపూర్ (వి) గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన నిర్వహించారు.ఎస్ఐ మాట్లాడుతూ బైకుపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, ఫోర్ వీలర్ నడుపెటప్పుడు సీట్‌బెల్ట్ తప్పనిసరి పాటించాలని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, అతివేగం రోడ్డు ప్రమాదలకు ప్రధాన కారణమని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని అన్నారు. రామకృష్ణపూర్ (వి) గ్రామంలో గతంలో రోడ్డు ప్రమాదాలతో మరణించడం జరిగిందని వారి కుటుంబాలచే గ్రామస్తులకు ప్రమాదాలకు గల కారణాలు ప్రమాదం తర్వాత వాళ్ల కుటుంబంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాంపెల్లి వీరేషం, గ్రామ ప్రజలు, యువకులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** యువత క్రీడల్లో రాణించి అద్భుతమైన ప్రతిభను చూపిస్తే గ్రామానికి మంచి గుర్తింపు లభిస్తుందని అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి అన్నారు గడిపెద్దాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను కొప్పుల శేషారెడ్డి టాస్ వేసి తొలి ప్రారంభించారు. అనంతరం బ్యాట్ చేత పట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ హరికృష్ణ , మాజీ ఎంపీటీసీ విట్టల్ రెడ్డి, మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు అభిలాష్ రెడ్డి, ఆజాం, మోహన్, వెంకట్, మల్లేశం, రాజు, ఉప సర్పంచ్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనంలో పనులు



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వెంగంపేటలోని పల్లెప్రకృతి వనం, స్మశాన వాటికలో పునరుద్ధరణ పనుల్లో భాగంగా గత రెండేళ్లుగా నిధులు లేమితో నిర్వహణ భారంతో చెత్తా చెదారం పేరుకుపోయిన పిచ్చి మొక్కలను ముళ్లపొదలను లేబర్ సాయంతో మంగళవారం శుభ్రం చేశారు. పార్క్‌లో లైటింగ్ ఏర్పాటు పక్కనే ఉన్న స్మశానవాటికల్లో విద్యుత్, నీటి సౌకర్యాలను తిరిగి పునరుద్ధరించే పనులు పునః ప్రారంభించారు. నర్సరీ పరిసర ప్రాంతాల్లో డోజర్ సహాయంతో శుభ్రం చేసి పనులు మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జవహర్ మాజీ సర్పంచ్ మండల కాంగ్రెస్ నాయకులు ఉపసర్పంచ్ కట్ల భవాని విష్ణు కార్యదర్శి వాసన స్వరూప ఐరి యానాయక్ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

### కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పి సంకీర్త్‌తో కలిసి రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, రవాణా, టిజిఎండిసి తదితర శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణాపై చేపట్టాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గతంలో మాన్యువల్ కూపన్ల ద్వారా ఉచితంగా ఇసుక అందించామని, ఇకపై ఆ విధానాన్ని పూర్తిగా నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇకపై జిల్లాలో ఇసుక అవసరమైన లబ్ధిదారులు తప్పనిసరిగా మన ఇసుక వాహనం యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు ఇరిగేషన్, టిజిఎండిసి అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ట్రాన్స్‌పోర్ట్ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టి ఓవర్‌లోడింగ్‌ను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పి సంకీర్త్ మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలించినా, అక్రమ డంపులు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవని తెలిపారు. పోలీసులతో కలిసి నిరంతరం తనిఖీలు చేపడతామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, రవాణా అధికారి సంధాని, ఆర్డీఓ హరి కృష్ణ, ఇరిగేషన్ శాఖ ఈఈ బసవ ప్రసాద్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** చేపల వేటకు వెళ్లి నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని తుజల్‌పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బర్ల శ్రీశైలం 48 సంవత్సరాలు అనే వ్యక్తి దామెరచెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు వల అతడి శరీరానికి చుట్టుకోవడంతో నీట మునిగి మృతి చెందాడు. గ్రామస్తులు నీటిలో నుంచి శ్రీశైలం మృతదేహాన్ని బయటకు తీయగా అప్పటికే శ్రీశైలం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ సిపిఐ

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/రేగొండ : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు మహాసభలు 18వ తేదీన ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల మందితో నిర్వహించడం జరుగుతా ఉంది ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాల్సిందిగా రేగొండ మండల కేంద్రంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు వాల్ పోస్టర్ ఆవిష్కరించడం ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మామిడాల సమ్మిరెడ్డి మాట్లాడుతూ బూర్జువా విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షకుల ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు నిర్వహించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ ఆవిర్భవించి జనవరి 18వ తారీకు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్నటువంటి సభకి మన ప్రాంతం నుండి ఎక్కువ మంది ఎర్రసైన్యం బయలుదేరాలని సభను దిగ్విజయం చేయాలని కోరారు. అట్లాగే సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఫైళ్ళ శాంతి కుమార్ మాట్లాడుతూ నేడు అధికారంలో ఉన్న పార్టీలు కార్పొరేట్ శక్తుల బలోపేతానికి మాత్రమే ప్రయత్నిస్తున్నాయని దేశ సంపద అంతా కూడా కార్పొరేట్ శక్తులకి ధారా దత్తం చేస్తుందని చేస్తుందని పేర్కొన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటి చంద్రమౌళి మాట్లాడుతూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో మావోయిస్టు నాయకుల్ని హతమారుస్తున్నారని దుయ్యబట్టారు. అటవీ సంపదని కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం కోసమే ఇలాంటి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని అమాయక గిరిజనులని ఆపరేషన్ కగారు పేరుతో హత్య చేస్తున్నారని, ఈ విధానాన్ని ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని పేర్కొన్నారు. భూపాలపల్లి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అన్నారపు రాజేందర్ రేగొండ మండల కార్యదర్శి పెంట రవి మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు మహాసభ ఖమ్మంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మడికొండ రాజమౌళి అన్న, కొమురయ్య, మడికొండ భాస్కర్, రాస మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాదె ఇన్నయ్య ఇంట్లో సోదాలు

ప్రజాపక్షం/జనగామ : ఇటీవల మావోయిస్టు పార్టీకి అనుకూలంగా మాట్లాడారనే పేరుతో అరెస్ట్ చేయబడిన గాదె ఇన్నయ్య ఇంట్లో మంగళవారం ఉదయం నుంచి ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వయించారు. జఫర్‌గడ్ మండలం సాగరం గ్రామంలో పాటో ఆశ్రమంలో సోదాలు నిర్వయించి పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. ఎన్ఐఏ అధికారులు విచారణ నిమిత్తం నాలుగు రోజుల కస్టడీ కోరగా కోర్టులు బుధవారం ఆదారాలు చూపాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయమే ఆశ్రమంలో సోదాలు నిర్వయించి పత్రాలతో పాటు లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. గాదె ఇన్నయ్య అరెస్ట్ తరువాత ఎవరిని లోనికి రానివ్వడం లేదు. మంగళవారం సైతం గేటుకు లాక్ వేశారు. ఎవరిని లోపలికి రానివ్వకుండా సోదాలు నిర్వయించారు. కాగా గాదె ఇన్నయ్య అరెస్ట్ అక్రమమం అన్న విమర్శలతో పాటు ఏకపక్షంగా సోదాలు నిర్వయించడం సరియైంది కాదని పలువురు మండిపడుతున్న పరిస్థితి.

## రాష్ట్ర ఫడరేషన్ ఆమోదంతో గంగాధర్ చేరిక

ప్రజాపక్షం/నిజాంపేట్ :మెదక్ జిల్లా ఏఐటీయూసీ కార్యవర్గ కౌన్సిల్ సమావేశం మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఏఐటీయూసీ లోపి గంగాధర్ చేయడం జరిగింది. ఏఐటీయూసీ మెదక్ జిల్లా కమిటీ ఆమోదంతో వారిని ఏఐటీయూసీ లోకి ఆహ్వానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫడరేషన్ మెదక్ జిల్లా యూనియన్ లో ఏ గంగాధర్ చేయడం జరిగింది. రాష్ట్ర ఫడరేషన్ నాయకత్వం అందరి ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. సీనియర్ నాయకులు రాజిరెడ్డి, బీడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్, సిద్దిపేట జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు రంగా రెడ్డి, గంగాధర్,పాల్గొన్నారు.

## జ్యోతిష్యాలయ కరపత్రిక ఆవిష్కరణ

ప్రజాపక్షం/అల్లాదుర్గం:శ్రీ మాధవానంద సరస్వతి స్వామి కరములచే శ్రీ జ్యోతిష్యాలయ కరపత్రిక మంగళవారం ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన ప్రసిద్ధ శ్రీ వైదిక స్మార్త జ్యోతిష పండితులు శ్రీ ప్రవీణ్ శర్మ స్వగృహంలో రంగంపేట పీఠాధిపతి మాధవనంద స్వామి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కాళేశ్వరంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో మంగళవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకరి రమ్య రాజబాబు దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ శ్రీపాదరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేసారు. అనంతరం డిసిసి అధ్యక్షులు కర్ణాకర్ మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని క్రికెట్ టోర్నమెంట్ పోటీలో యువత అధికంగా పాల్గొని జిల్లా స్థాయిలో రాణించాలని కోరారు. మారుమూల ప్రాంతంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం పట్ల టోర్నీ నిర్వాహకులు రమ్య రాజబాపు దంపతులను డిసిసి అధ్యక్షులు కర్ణాకర్ ఈ సందర్భంగా అభినందించారు. అంతకు ముందు డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్ సతీసమేతంగా కాళేశ్వర ముక్తీశ్వర ఆలయాన్ని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఆయనకు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామి వారి శేష వస్త్రలతో సన్మానించి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, సీనియర్ నాయకులు వామన్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గండేసిరి సత్యనారాయణ, మైనార్టీ సబ్ డివిజన్ అధ్యక్షులు ఆశ్రర్ కురిషి, యూత్ నాయకులు అరుణ్, కిరణ్, సీనియర్ నాయకులు మదుసూదన్, జానీ, కొండ్రా రాజబాపు, పేకిల్, వార్డు సభ్యులు రాజశేఖర్, ఇమ్రాన్, పోతర్ల ప్రేమ్ కుమార్, అప్పాల శ్రీనివాస్, మట్టేవాడ సురేష్, జన్ను శేఖర్, తిలక్ చారి, చిట్యాల అఖిల్, కీర్తి రాజు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ సంకీర్త్

ప్రజాపక్షం/భూపాలపల్లి : అమ్మ మనకు జన్మనిస్తే భద్రత అనేది పునర్జన్మను ప్రసాదిస్తుందని, రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం గ్రామంలో రోడ్ సేఫ్టీ కార్యక్ర మంలో భాగంగా గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడి వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి కారణాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, అనుమతించిన వేగ పరిమితిని మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహన దారుడు తనతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించి, ప్రమాదాల కారణంగా వారు ఎదుర్కొంటున్న మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులను వారి అనుభవాల ద్వారానే ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ సంఘటనలు ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత చైతన్యం తీసుకువచ్చేలా ఉపయోగపడ్డాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రవాణాశాఖ అధికారి ఎండి సంధాని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కొంగాల జట్టు

## సూర్యం చేతుల మీదుగా విజేతలకు బహుమతి

ప్రజాపక్షం/వాజేడు : ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని కొంగల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కేపీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతా రాష్ట్ర క్రికెట్ టోర్నీ మెంట్ 15 రోజులపాటు నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 30 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్ కొంగాల, చర్ల గ్రామాల మధ్య జరుగగా కొంగాల జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ఓటమికి గురైన చర్ల జట్టు రెండో స్థానంలో నిలిచింది. జగన్నాపురం జట్టు వాజేడు జట్టుపై ఘనవిజయం సాధించి మూడో స్థానంలో నిలిచింది. గెలుపొందిన ఓటమికి గురైన మూడవ స్థానంలో గెలిచిన అత్యధిక ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు బహుకరించారు. మొదటి స్థానంలో నిలిచిన కొంగాల జట్టుకు క్రికెట్ టోర్నీ కప్పుతో పాటు 50 వేల రూపాయల నగదు మంత్రి సీతక్క తనయుడు సూర్యం, వాజేడు ఎస్సై జక్కుల సతీష్, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల పూడి విక్రాంత్ సర్పంచుల చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా రెండవ స్థానంలో నిలిచిన చర్ల జట్టుకు భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బహుకరించిన 30 వేల రూపాయలు క్రికెట్ టోర్నీ కప్పును అందజేశారు. మూడో స్థానంలో నిలిచిన జగన్నాధపురం జట్టుకు కొంగాల సర్పంచ్ చేతుల మీదుగా పదివేల రూపాయలు టోర్నీ కప్పును అందజేయడం జరిగింది. యూత్ లీడర్ దాట్ల ఖాళీ కృష్ణ, సురేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు గౌరవ సర్వేశ్వరరావు, గుమ్మడిదొడ్డి సర్పంచ్ బోధ బోయిన భరత్, చెన్నం ఎల్లయ్య,కొంగాల సర్పంచ్ కళ్యాణి, ఉప సర్పంచ్ నాగేష్, ఆలం శ్రీకాంత్, రాహుల్, సునీల్, బన్నీ, ఆలం సాయి పాల్గొన్నారు.

# రోడ్డు నియమాలతో ప్రాణాలు కాపాడండి

## పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్

ప్రజాపక్షం/వాజేడు : రోడ్డు నియమాలతో ప్రాణాలు కాపాడండి. సజీవంగా గమ్యం చేరుకోండి. అనే నినాదంతో పేరూరు పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తారంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదు, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ వినియోగించాలని వారికి సూచించారు. పాదచారుల భద్రతను గౌరవిస్తూ జీబ్రా క్రాసింగ్ ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు దీనస్థితిని వివరిస్తూ ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు స్వచ్ఛందంగా పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతర ప్రాణాలు కూడా కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాపక్షం/జనగామ : ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు పండగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేరుగా వేతనాలు అందిస్తామని, దళారీ వ్యవస్థను రద్దు చేస్తామని, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న వారి పేర్లను ఆన్‌లైన్ చేస్తామని, నూతన మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న వారికి వేతనాలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. ఎంసిహెచ్ చంపక్‌హిల్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రెండు మాసాలుగా వేతనాలు ఎండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే ఇవ్వాలని రాపర్తి రాజు డిమాండ్ చేశారు.

# ఘనంగా రేణుకా ఎల్లమ్మ అభిషేకం

ప్రజాపక్షం/కొల్చారం:ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కొమ్ముల స్వాతి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల పరిధిలో ని పోతం శెట్టిపల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో మంగళవారం కొమ్ముల స్వాతి శ్రీనివాస్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు మహేష్ మంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన వితరణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొమ్ముల యాదగౌడ్, శ్రీశైలం గౌడ్, రామకృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజుగౌడ్, వెంకగౌడ్, ధర్మవిర్ గౌడ్, అంజగౌడ్, కృష్ణగౌడ్, ఏగొండ గౌడ్ ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలి

## మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్

ప్రజాపక్షం/పాపన్నపేట : రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అ లివ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత, నియమాలు, నిబంధనల పై నేటి నుండి పది రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించాలన్న తలంపుతో చేపట్టిన వారోత్సవాల్లో భాగంగా మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రమైన పాపన్న పేట గ్రామ పంచాయతీ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంల ఉంటుందన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్టు ఉపయోగించకపోవడం వల్ల జరుగుతున్నాయన్నారు. స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఎస్ఐ సార శ్రీనివాస్, ఉప సర్పంచ్ సద్దాం హుసేన్, మాజీ ఉప సర్పంచ్ ఖలీం, వార్డు సభ్యులు పోలు నాయకులు, వల్లందెశి శ్రీనివాస్, ప్రసాద్, ముశేటి కిష్టయ్య పోలీసు సిబ్బంది, వాహన చోదకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రూ.1కోట 21లక్షల విలువైన గంజాయి దహనం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న రూ.1కోటి 20లక్షల 56వేల 500 విలువ చేసే 241 కిలోలు 956 గ్రాముల గంజాయి, 226 గ్రాముల హాషీష్‌ను మహబూబాబాద్ పోలీసులు దగ్ధం చేశారు. ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఎన్డీపీఎస్ చట్టం కింద ఉన్న కేసులకు సంబంధించిన గంజాయి, హాషీష్‌ను దగ్ధం చేశారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సమావేశం నిర్వహించి, న్యాయస్థాన అనుమతితో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న మొత్తం ఒక కోటి ఇరవై ఒక లక్షల యాభై ఆరు వేల ఐదు వందలు రూపాయల విలువ గల 241 కిలోలు 956 గ్రాముల గంజాయి మరియు 226 గ్రాముల హాషీష్ ను నిబంధనల ప్రకారం దగ్ధం చేయడం జరిగింది. మహబూబాబాద్ టౌన్, డోర్నకల్, కేసముద్రం, కురవి, గూడూరు, గర్ల, మరిపెడ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులకు సంబంధించిన మాదక ద్రవ్యాలను వరంగల్ కాకతీయ మెడి వేస్ట్ యూనిట్ లో ప్రత్యేక యంత్రాల ద్వారా పూర్తిగా దగ్ధం



చేసి నాశనం చేశారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ హెచ్చరించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీస్ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

**గుడుంబా కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ దాడులు**

**గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చందుగూడెంలోని గుడుంబా కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు నిర్వహించింది.వివరాల్లోకి వెళితే వరంగల్ డిప్యూటీ కమిషనర్ శ్రీజ అంజన్ రావు ఆదేశాల మేరకు మానుకోట డిపిఒ కిరణ్ ఆదేశాలతో గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు మండల చంద్రుగూడెంలో గ్రామంలోని నాటు సారాయి అమ్మకం కేంద్రాలపై పక్కా సమాచారంతో దాడి చేసి ఇద్దరిని అదుపులో తీసుకోవడం జరిగింది.ఈసందర్భంగా ఆరు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోగా నిందితులు స్వర్ణపు సుగుణ దోమ స్వరూప ఇరువురిని గూడూరు తాహసిల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాటుసారా తయారికి ఉపయోగించే ముడి సరుకులు బెల్లం పట్టిక నాటు సారా తయారికి వాడే చక్కర ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువచేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి తెలిపారు.

# జాతర పేరుతో దోపిడీ

ప్రజాధనం అభాసుపాలు
నాసిరకం పనులతో ఆందోళనలో ప్రజలు
సొమ్ము చేసుకుంటున్న కాంట్రాక్టర్లు



**ప్రజాపక్షం/ములుగు :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరకు పూర్వ వైభవం తేవాలనే సంకల్పంతో ములుగు జిల్లాలో పుట్టిన మంత్రి సీతక్క చేతికి కంకణం కట్టుకొని గిరిజన సాంప్రదాయం ప్రకారం సమ్మక్క సారలమ్మ మేడారం జాతరను అద్భుతమైన రీతిలో గుడి కట్టాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో జాతరకు రూ.251 కోటి నిధులను మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. మంత్రి సీతక్క కంటికి కునుకు లేకుండా వేగవంతంగా పనులు చేపట్టాలని అభివృద్ధిలో ములుగు జిల్లా ముందు వరుసలో ఉండే విధంగా దేశ నలుమూలల నుండి వేలాది సంఖ్యలో భక్తులు సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించేందుకు కోటికి పైగా భక్తులు వస్తుంటారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని అన్ని ఏర్పాట్లు చేయించడం జరిగింది. అలాగే మేడారం జాతర అభివృద్ధి పనుల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారానికి ఒకసారి వచ్చి పనులను పరిశీలించడం జరుగుతుంది. అయినప్పటికి పరిశీలన జరిగినప్పుడే పనులు నాణ్యతగా చేస్తున్నారని, మంత్రుల పరిశీలన లేని సమయంలో కాంట్రాక్టర్లు ఇష్టంవచ్చినట్లు పనులు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

**బడా బాబుల అండతోనే నాసిరకం పనులు...**

జిల్లాలో తాడ్వాయి మండలం మేడారం జాతరలో సమ్మక్క సారలమ్మ గుడి అభివృద్ధి పనులు ఇన్ని సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. ఈ పనుల్లో పరిశీలన ఉన్నప్పుడే పనులు సాఫీగా జరుగుతున్నాయని, పరిశీలన లేని సమయంలో బడాబాబుల పేరుతో కాంట్రాక్టర్లు బడా బాబులకు ఫోన్ చేస్తూ నాసిరకం పనులు చేస్తున్నారు. ఎందుకు అలా చేస్తున్నారని ప్రశ్నించగా మాకు పెద్ద వాళ్ళ అండగా ఉన్నారని వారు పేర్లు చెబుతున్నట్లు సమాచారం. ఇప్పటికైన జాతర సమయం దగ్గర పడుతున్నందున మంత్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించి నాసిరకం పనులు చేసే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గూడూరు మండల కేంద్రంలో...

# పిచ్చికుక్కల స్వైర విహారం

రోడ్డుమీదకు వెళ్లాలంటే జంకుతున్న చిన్నపిల్లలు, వృద్ధులు
శర్మవ్యాధి బారిన పడ్డ వీధి కుక్కలు
మనుషులకు సోకుతుందనే భయంతో మండల ప్రజలు



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డు మీదికి వెళ్లాలంటే ఎక్కడ పిచ్చి కుక్కలు దాడి చేస్తాయో అన్న భయంతో బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు. గూడూరు మండల కేంద్రంలో సుమారు 30 నుండి40 వీధి కుక్కలు సంచరిస్తుండగా వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయకపోవడంతో వాటి సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో గూడూరు మండలంలో పిచ్చికుక్కల సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటి గ్రామపంచాయతీ సిబ్బంది తుతూ మంత్రంగా వాటిని నిర్మూలించే పని చేశారే తప్ప శాశ్వతమైన పరిష్కారాన్ని చూపించలేదు. అదేవిధంగా గూడూరు మండల కేంద్రంలో 365వ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాల వెంబడి కుక్కలు వెళ్లడంతో వాహనదారులు భయంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా వాహనాలు స్పీడుగా వెళ్లున్న సందర్భంలో కుక్కలు అడ్డురావడంతో పెను ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే అధికారులను గూడూరు మండల కేంద్రం ప్రజలు పిచ్చికుక్కల సమస్యపై త్వరితగతిన పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

**వీధికుక్కలకు వింత చర్మ వ్యాధి :**

గూడూరు మండల కేంద్రంలో తిరుగుతున్న కుక్కల్లో ఎక్కువ శాతం చర్మ వ్యాధికి గురవుతున్నాయి. దీంతో కుక్కలు ఎక్కడబడితే అక్కడ సంచరించడంతో పాటు ఇంటి పరిసరాల్లో కుళాయిల్లో నీళ్ల తాగడం, కాలువల్లో నీళ్ల తాగడం, అవే వాటర్ మండల ప్రజలు ఉపయోగించడం ఎక్కడ వ్యాధి సోకుతుందో అని భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పిచ్చి కుక్కల ద్వారా సంభవించే రేబిస్ అనే వ్యాధి ఒకవేళ కుక్కల ద్వారా మనుషులకు సోకితే పెనుప్రమాదం సంభవించే అకాశం ఉన్నందున అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బచ్చన్నపేటలో భూ భారతి డాక్యుమెంట్ రైటర్‌లపై విచారణ జరపాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** బచ్చన్నపేట మండలంలో భూ భారతి రిజిస్ట్రేషన్‌లపై పూర్తి విచారణ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర నాయకులు తుప్పతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలోని భూ భారతిలో జరిగిన అవకతవకలతో ఖజానాకు కోట్లలో టోకరా వేసిన నేపథ్యంలో బచ్చన్నపేటలో రైతులు స్లాట్ బుక్ చేసుకుందామని మండలంలోని డాక్యుమెంట్ రైటర్ల దగ్గరికి వస్తుండడంతో స్లాట్‌తో పాటు అదనంగా రెవెన్యూ అధికారులకు వేలల్లో ముట్టచెప్పాలని వసూళ్ల దందా జరుగుతుందన్నారు. కావున రెవెన్యూ అధికారుల పేరు చెప్పి డాక్యుమెంట్ రైటర్లు చేస్తున్న వసూళ్ల దందా, రెవెన్యూ అధికారుల పాత్రపై క్షుణ్ణంగా విచారణ జరుపడంతో పాటు గత 2 సంవత్సరాల నుండి జరిగిన అన్ని రిజిస్ట్రేషన్లపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలిసిన సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండల కేంద్రానికి చెందిన, గ్రామ సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని వారి ఆయనను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ పంచాయతీ తీర్మాన పత్రాన్ని వారికి అందజేశారు. అనంతరం, ఎడ్ల లావణ్య రాజు మాట్లాడుతూ, మీ నీలిమ ఆస్పత్రిలో, మా గ్రామ ప్రజలకు, ఉచిత వైద్య సేవలు అందించాలని, మా గ్రామ అభివృద్ధి కోసం మీ సహాయ సహకారాలు అందజేయాలని వారు కోరారు. పల్లారాజేశ్వర్ రెడ్డి స్పందించి, మీ గ్రామంలోని ఎటువంటి సమస్యలు లేకుండా, మీకు అందుబాటులో ఉండి, ఉచితంగా మెరుగైన వైద్య సేవలు మా ఆస్పత్రిలో చికిత్సలు అందేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బంధు సత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు, బెజ్జం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదా రంగనాయకుల కళ్యాణం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కేంద్రంలోని శ్రీవేల్పుగొండ లక్ష్మి నరసింహ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో శ్రీగోదా రంగనాయకుల కళ్యాణం అంగరంగ వైభవంగా వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామచంద్రస్వామి ఆయంలో నిర్వహించిన గోద రంగనాయక కళ్యాణానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసచారి, కృష్ణమాచార్యులు, వెంకన్న చార్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి కృషి

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్ వసుంధర దేవి, డీఐఈవో జితేందర్ రెడ్డి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ను మంగళవారం కలిశారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రగతిని డీఐఈవో కలెక్టర్‌కు వివరించారు. కళాశాలల మరమ్మత్తుల కోసం రూ.5.60కోట్లు మంజూరయ్యాయని, ప్రతి గదిలో సీసీ కెమెరాలు, అత్యాధునిక ఐఎఫ్‌బీ పరికరాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఫిజిక్స్ వాలా ద్వారా డిజిటల్ క్లాసులు, ఎంసెట్, జేఈఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. సైన్స్ ల్యాబ్‌ల నిధులు, స్టడీ అవర్స్, మెగా పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ వసతులను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను చేరాలని ఆయన కోరారు.

## భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రిజ్వాన్

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రకృతితో ముడిపడి ఉన్న పండుగల్లోనింటిలో ముఖ్యమైన సంక్రాంతి పండుగ సందర్భంగా జనగామ జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. భోగితో భోగభాగ్యాలు, సంక్రాంతితో ఆనందాలు, కనుమతో కొత్త సంతోషాలు ప్రతి ఇంటా నిండాలని కలెక్టర్ కోరారు.

# జనగామ జిల్లాకు ధోకా లేదు

## మార్చే పరిస్థితి వస్తే ఉద్యమమం

### పల్లా ప్రజల్ని ఆయోమయానికి గురి చేయొద్దు



**ప్రజాపక్షం/జనగామ :** జిల్లాల మార్పులో జనగామకు ఎలాంటి ధోకా లేదు. ఒక వేల మార్చే పరిస్థితి వస్తే ఉద్యమమం చేస్తామని డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి అన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజకీయ లబ్ధి కోసం ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, టిపిసిసి సభ్యులు లకావత్ లక్ష్మి నారాయణ నాయక్, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లా మారుతున్నట్లు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రజల్ని రెచ్చగొట్టడం సరియైంది కాదని, కొట్లాడి తెచ్చుకున్న జనగామ జిల్లా ఏర్పాటులో పల్లా పాత్ర ఏమీ లేదన్నారు. తెలంగాణ ఏర్పడగానే 11వ జిల్లాగా జనగామ ఉంటుందని ప్రకటించిన కేసీఆర్ ప్రజల పోరాటం ఫలితంగా విధిలేక 33 జిల్లాల్లో చివరిదిగా జనగామను ప్రకటించారన్నారు. జనగామ జిల్లా ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు జరిగాయని, ఆ ఉద్యమాల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ శ్రేణులు ఎక్కడా లేరన్నారు. జిల్లాలు శాస్త్రీయంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచిస్తున్నారని, ఒకే నియోజకవర్గంలోని కొన్ని మండలాలు ఒకోక జిల్లాలో ఉండడం వలన ఎన్ని సమస్యలు వస్తున్నాయో పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పాలన్నారు. సిద్దిపేట లాంటి జిల్లాను 24 మండలాలతో ఏర్పడితే జనగామను 12 జిల్లాలకు కుదించారని, చేర్యా, కొమురవెల్లి, మద్దూర్ మండలాలను సిద్దిపేటలో ఎందుకు కలిపారని ప్రశ్నించారు. ఒక నియోజకవర్గం పూర్తిగా ఒకే జిల్లాలో ఉండడం వలన పాలనా పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటుందన్నారు. ఇందు కోసం కమటి వేసి అధ్యయనం తరువాతనే జిల్లాల పునర్విభజన ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పిందన్నారు. వరంగల్ నగరాన్ని రెండు జిల్లాలుగా విడగొట్టడం సరియైంది కాదని అక్కడి ప్రజలు, రాజకీయ నాయకులు చెబుతున్నారు తప్ప జనగామ లాంటి జిల్లాలు ఎత్తేస్తారని ఎక్కడా చెప్పలేదన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజకీయంగా లబ్ధి పొందడం కోసం ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నారని, జనగామ మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా విషయాన్ని ముందుకు తీసుకురావాలని చూస్తున్నారన్నారు. జనగామ మున్సిపాల్టీని కైవసం చేసుకుంటామని చెబుతున్న చెబుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ కాంగ్రెస్ అడ్డా అనే విషయం మరిచిపోవద్దు అన్నారు. 30 వార్డుల్లో 28 వార్డుల్లోనూ కాంగ్రెస్ గెలుస్తుందని, గెలిపించి చూస్తామన్నారు. జిల్లా మార్పుపై కడియం శ్రీహరి ఎలాంటి వాఖ్యలు చేయలేదని, జనగామ జిల్లా ఏర్పాటులో కడియం పాత్ర ఎక్కువగా ఉందనే విషయాన్ని మరిచిపోవద్దు అన్నారు. ప్రజల్ని అయోమయానికి గురిచేస్తే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజలు ఎవరు నమ్మవద్దు అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సిహెచ్ రాజమౌళి, లొక్కుంట్ల ప్రవీన్, మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, వై సుదాకర్, ఉడుత రవి యాదవ్, అభిగౌడ్, వంగాల మల్లారెడ్డి, కరుణాకర్ రెడ్డి, బడికె ఇందిర, ఆలేటి సిద్ధిరాములు, బొట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**జనగామను రద్దు చేయడం జరగదు : కొమ్మూరి**

జనగామ జిల్లాను రద్దు చేయడం జరగదని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయనొక ప్రకటన చేస్తూ పల్లా రాజేశ్వర్‌రెడ్డి జిల్లాను రద్దు చేస్తున్నారని చెప్పడం సరియైంది కాదన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల కోసమే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇలాంటి ఎత్తులు వేస్తున్నారని, ప్రజల్ని అయోమయానికి గురి చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. జిల్లా ఏర్పాటులో బిఆర్ఎస్ పాత్ర ఏమీ లేదని, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం కలిసి ప్రజల్ని ఏకం చేసి పోరాటం చేస్తేనే జిల్లా వచ్చిందన్నారు. ప్రభుత్వంలో ఉండి కూడా పల్లా ఏం చేయలేకపోయారని, నేడు అభివృద్ధి కోసం ఒక్క రూపాయి తీసుకురాకపోగా, వచ్చిన నిధులు తానే తెప్పించానని ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాటలు ఎవరు నమ్మొదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వైభవోపేతకంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయంలో మంగళవారం గోదాదేవి రంగనాయకి ల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ మాట్లాడుతూ, తిరుమల స్వామి ఆలయంలో అత్యంత వైభవపేతంగా ముగించుకుని గోదాదేవి రంగనాయకుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు వచ్చి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం సనాతన ధర్మానికి ఎంతో ఉపయోగపడతాయని.ఆ స్వామివారి కృప మండల గ్రామ ప్రజలపై ఉండాలన్నారు. అనంతరం ఆలయ,అన్నదాన వితరణ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మండల ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో స్థానిక ఎస్ ఐ రాజేష్ పాల్గొని రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ ఈకార్యక్రమంలో ఆలయ ఏవో రవికుమార్, ముత్యంరెడ్డి, ఆలయ చైర్మన్ అక్కల రాంరెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్, ఎల్లాగౌడ్, కాకి రాజయ్య, రాజిరెడ్డి, రాజు, గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేశం, ఉప సర్పంచ్ ఆకుల మహేందర్, అబ్బా రెడ్డి, లింగమూర్తి, గందే రాములు, బిక్షపతి, మధు, వీరముల్లు బాలకృష్ణ, నాయిని వెంకటేశం, శ్రీనివాస్, శ్యామ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ భారతి అక్రమాలపై విచారణ ముమ్మరం

## పోలీసుల అదుపులో 16 మంది

### మరికొందరిని విచారిస్తున్న పోలీసులు

### నేడు మీడియా ముందుకు దోషులు



**ప్రజాపక్షం/జనగామ :** భూ భారతి అక్రమాలపై విచారణ ముమ్మరమైంది. పోలీసుల అదుపులో 16 మంది ఉండగా మరికొంత మందిని విచారిస్తున్నారు. జనగామ పట్టణంలోనే కాకుండా పాలకుర్తి లాంటి పల్లె టూర్లకు సైతం వీరి మోసాలు పాకినట్లు తెలుస్తుంది. మంగళవారం విచారణ పూర్తి చేసి దోషులను బుధవారం మీడియా ముందుకు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

భూ భారతి పోర్టల్‌లో లొసుగుల్ని ఆసరా చేసుకొని కోట్ల రూపాయలు కొల్లగొట్టిన మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాల మోసాలు ఈ నెల 8న జనగామ జిల్లా కేంద్రంగా వెలుగులోకి రాగా జనగామ తహశీల్దార్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ ప్రారంభించారు. జనగామ ఎసిపి బిఎల్ అధికారి దీనికి సారథ్యం వహిస్తూ పూర్తి విచారణ మొదలు పెట్టారు. జిల్లాలోని మీ సేవా, ఇంటర్‌నెట్ కేంద్రాలే కాకుండా పక్క జిల్లాల్లోని మోసాలపైనా ఆరా తీశారు. యాదాద్రి జిల్లాకు చెందిన వారు ఎక్కువగా ఉండడంతో ఆ జిల్లా పోలీసుల సహకారంతో విచారణ జరుగుతుంది. క్రైం పార్టీలను సైతం రంగంలోకి దింపి వారి ఫోన్ నెంబర్లు, ఎవరి ఎవరికి లింక్‌లు ఉన్నాయనే విషయంపైనా ఆరా తీశారు. సోమవారం విచారణ పూర్తి అయినప్పటికి పక్కా ఆధారాలు, ఎంత డబ్బు అక్రమార్కులు కొల్లగొట్టారు అనే విషయంపై మంగళవారం డిసిపి రాజమహేంద్రనాయక్ సారథ్యంలో సమీక్ష నిర్వయించారు. అనుమానితుల బ్యాంక్ ఖాతాలను సైతం సీజ్ చేశారు. వారి అకౌంట్లో ఎంతెంత డబ్బు జమ అయ్యింది అనే విషయాన్ని సైతం ఆరా తీశారు. జనగామ, యాదాద్రి జిల్లా కేంద్రాలుగా ఈ రాకెట్ దంగా జరగగా సుమారు వంద కోట్లకు పైగానే వీరు కొల్లగొట్టినట్లు తెలుస్తుంది. ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో జనగామ జిల్లాలో విచారణ పూర్తి చేసి దోషుల అరెస్ట్, రిమాండ్ అనంతరం ఇతర జిల్లాలపై దృష్టి పెట్టే అవకాశం ఉంది.

**తహశీల్దార్ కార్యాలయంలో పూర్తి వివరాల సేకరణ**

కాగా కేసు విచారణలో జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి మంగళవారం జనగామ తహశీల్దార్ కార్యాలయంలో పూర్తి వివరాలు సేకరించినట్లు సమాచారం. తహశీల్దార్ హుస్సేన్‌తో సమావేశమై ఎన్ని రిజిస్ట్రేషన్లు అయ్యాయు, ఎన్ని రిజిస్ట్రేషన్ల డబ్బులు తక్కువగా జమ చేశారు, ఏఏ సెంటర్ నుండి దందా జరిగిందనేది తేల్చినట్లు తెలుస్తుంది. కాగా కొందరు స్వతంత్రంగా తాము చేసిన పొరపాట్లను ఒప్పుకోగా కొందరు మాత్రం ఒప్పలేదని తెలుస్తుంది. వారి నుండి సమాచారం ఎలా రాబట్టాలనే దానిపై పోలీసులు కసరత్తు చేస్తున్నారు.

**జనగామలో ఒక సెంటర్ కేంద్రంగా దందా**

జనగామలో తహశీల్దార్ కార్యాలయానికి దగ్గరలో ఉన్న ఒక సెంటర్ కేంద్రంగా భూ భారతి మోసాల దందా ఎక్కువగా జరిగినట్లు తెలుస్తుంది. అయితే ఆ సెంటర్ నిర్వాహకుడిని పట్టుకొని త్వరగా విడిచిపెట్టడంపై అనుమానాలు రేకెత్తున్నాయి. ఆ నిర్వాహకులు తమకు ఎలాంటి సంబంధం లేదంటు గల్లా ఎగరవేసుకొని తిరుగుతున్నట్లు చర్చించుకుంటున్నారు. ఆయనను వదలి పెట్టడానికి కూడా కొన్ని కారణాలు ఉన్నట్లు సమాచారం. ఏదీ ఏమైనా జనగామ కేంద్రంగా జరిగిన భూ భారతి మోసాల చిట్టా త్వరలోనే పోలీసులు బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండలం పరిధిలోగల బహిరందిబ్బ గ్రామంలో సర్పంచ్ వీరప్ప ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, సంక్రాంతి సంబరాలలో మహిళ సోదరీమణులు భాగస్వాములు కావడం అభినందనీయం అని, మన సంస్కృతీ సంప్రదాయాలను, సంక్రాంతి పండుగ విశిష్టత ను నేటి తరం వారికి తెలియచేయడం ఈ ముగ్గుల పోటీ ప్రత్యేకత అని, సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. సంక్రాంతి వాతావరణం ముందే వచ్చినట్టు కనిపిస్తుందని, సంక్రాంతి పండుగను పల్లె వాతావరణం ను ప్రతిబింబించేలా ఈ ముగ్గులు సంక్రాంతి పర్వదినం ను ప్రతిబింబించేలా ఆకట్టుకున్నాయి అని వాటి ని వేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షురాలు సౌమ్య సురేష్ గౌడ్, సర్పంచ్ వీరన్న, జైపాల్, విశ్వేశ్వర్, చెన్నప్ప, పాపయ్య, బక్కన్న, అంజయ్య, శ్రీకాంత్, నర్సింలు, స్వరూప, వీరమని, నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచుల పోరం మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా ఏ నర్సా గౌడ్, ఉపాధ్యక్షులుగా జి.నవీన్, ప్రధాన కార్యదర్శిగా వి.సురేష్

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ ఉప సర్పంచుల ఫోరం మండల కమిటీని మంగళవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 20 మంది ఉప సర్పంచ్ లు సమావేశం ఏర్పాటు చేసుకొని ఉప సర్పంచ్ ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎల్లాపూర్ ఉప సర్పంచ్ ఏ నర్సా గౌడ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా అచ్చంపేట ఉప సర్పంచ్ జి.నవీన్, ప్రధాన కార్యదర్శిగా రంజాతాండా ఉప సర్పంచ్ సురేష్, గౌరవ అధ్యక్షులుగా పెద్ద చింతకుంట ఉపసర్పంచ్ కుమ్మరి అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా ఇబ్రహీంబాద్ ఉప సర్పంచ్ దాడిగా బాలయ్య తో పాటు మరో కొంతమందిని ఎన్నుకున్నారు. అయితే ఉప సర్పంచ్ ల ఫోరం మండల కమిటీని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు మధుకర్ రెడ్డి, ఆవంచ సర్పంచ్ స్రవంతి కర్ణాకర్, కొండల్ రెడ్డి మాజీ సర్పంచులు జితేందర్ రెడ్డి ,సేనాధిపతి, రవిలు సన్మానించారు.

# రేగోడ్‌లో గ్రామపంచాయతి వద్ద రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు

### అవగాహన లేకనే ప్రమాదాలు తహసీల్దార్ దత్తారెడ్డి

**ప్రజాపక్షం/రేగోడ్ :** వాహనదారులకు సరైన అవగాహన లేకపోవడం తో ప్రమాదాలు జరుగుతున్నాయని తహసీల్దార్ దత్తారెడ్డి ఎస్సై పోచయ్య అన్నారు మంగళవారం రేగోడ్ గ్రామపంచాయతీ వద్ద రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు వారికి జరిగిన ప్రమాదాల గురించి వివరించారు రేగోడ్ గ్రామానికి చెందిన వెన్నెల రాజు తన కుమారుడు నారాయణఖే వెళ్లి తిరిగి వస్తుండగా హెల్మెట్ లేనందు త్రిబుల్ రైడ్ ఉండడం వల్ల బండి కంట్రోల్ కాక ప్రమాదం జరిగి మరణించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి మార్కెట్ కమిటీ యాడ్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా రేగోడ్ మాజీ సర్పంచ్ విజయభస్కర్ మాజీ కోఆప్షన్ చోటు మియా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చక్రపాణి మల్లికార్జున్ కృష్ణ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర ఫెడరేషన్ ఆమోదంతో గంగాధర్ చేరిక

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మెదక్ జిల్లా ఏఐటియుసి కార్యవర్గ కౌన్సిల్ సమావేశం మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఏఐటీయూసీ లోప గంగాధర్ చేయడం జరిగింది. ఏఐటీయూసీ మెదక్ జిల్లా కమిటీ ఆమోదంతో వారిని ఏఐటీయూసీ లోకి ఆహ్వానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ మెదక్ జిల్లా యూనియన్ లో ఏ గంగాధర్ చేయడం జరిగింది. రాష్ట్ర ఫెడరేషన్ నాయకత్వం అందరి ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజిరెడ్డి, బీడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారు లక్ష్మణ్, సిద్దిపేట జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు రంగారెడ్డి, గంగాధర్,పార్వతి బాలా గౌడ్, దాసు సంతోష, నందం కేశవులు తదితరులు పాల్గొన్నారు.